వారాహి అమ్మవారి పూజల్లో ఎమ్మెల్యే


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్

కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ తిరుమలనగర్‌లోని పోచమ్మ ఆలయంలో బుధవారం నిర్వహించిన వారాహి అమ్మవారి నవరాత్రుల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు వారిని సత్కరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మడి జంపాల్‌రెడ్డి, బ్రహ్మచారి, మల్లేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే వారికే గుర్తింపు


వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

గౌతంనగర్: కష్టపడి పనిచేసే కార్యకర్తలకు బీఆర్‌ఎస్‌లో గుర్తింపు ఉంటుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గౌతంనగర్‌కు చెందిన బీఆర్‌ఎస్ కార్యవర్గ రితేష్ సోను జన్మదిన వేడుకలను బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు మరమ్మతుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

మౌలాలి: వినాయక్‌నగర డివిజన్ పరిధిలోని కాకతీయనగర్ మెయిన్ రోడ్డు బీటీ మరమ్మతులను కార్పొరేటర్ రాజ్యలక్ష్మి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్, డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాశ్ ఆయి, సురేశ్, గోపాల్, జగదీశ్ చారి తదితరులు ఉన్నారు.

ఎన్‌జీఆర్‌ఐలో 'ఎక్స్‌ప్లోరింగ్ మదర్ ఎర్త్'


శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు, సైంటిస్టులు తదితరులు

ఉప్పల్: జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ ఎన్‌జీఆర్‌ఐలో ఎక్స్‌ప్లోరింగ్ మదర్ ఎర్త్ పేరిట రెండురోజుల పాటు 'జిగ్యాస' వేసవి శిబిరాన్ని నిర్వహించినట్లు సంస్థ ప్రకటించింది. జంట నగరాలకు చెందిన తొమ్మిది, పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపింది. భూ గ్రహం, దాని నిర్మాణం, ప్రస్తుత స్థితి, పర్యావరణం, సహజ వనరులు, ప్రకృతి విపత్తుల సంభావ్య ప్రమాదాల గురించి విద్యార్థులకు శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా వివరించారు. ఐదు పాఠశాలలకు చెందిన దాదాపుగా 45 మంది విద్యార్థులు, 10 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు ఎన్‌జీఆర్‌ఐ సేవలు ఎలా అందుతున్నాయో డైరెక్టర్ డా. ప్రకాశ్ కుమార్ వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో డా. విజయ్ కుమార్, డా. బిస్వజిత్ మండల్, డా. రాజీవ్ యాదవ్, డా. సతీశ్ చంద్రపురి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

రామంతాపూర్ : పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని కోరుతూ కార్పొరేటర్ బండారు శ్రీవాణి బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరానగర్ శేఖర్ బస్తీ నుంచి గంగమ్మ ఆలయం వరకు కొత్త రోడ్డు వేయాలని ఇందిరానగర్ నుంచి నేతాజీనగర్‌కు వెళ్లే డ్రైన్ పనులను త్వరగా చేపట్టాలని పేర్కొన్నారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే పనులు ప్రారంభించేలా కృషి చేస్తానని హామీనిచ్చారని ఆమె తెలిపారు.


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

మాజీ మేయర్ పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు

బోడుప్పల్: సింగిల్ బెంచ్ తీర్పును నిలిపేయాలని కోరుతూ బోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కొట్టేసింది. బోడుప్పల్ మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం తీర్మానం పెడుతూ మే 17న కాంగ్రెస్ కార్పొరేటర్లు కలెక్టర్‌కు నోటీసు ఇచ్చారు. దానిని సవాలు చేస్తూ అప్పటి మేయర్ బుచ్చిరెడ్డి సింగిల్ బెంచి ఇచ్చిన తీర్పు చెల్లదని, అవిశ్వాసం నిలిపివేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు బుచ్చిరెడ్డి పిటిషన్‌ను పరిశీలించి డిస్మిస్ చేసింది. దీంతో ఈ నెల 15వ తేదీన మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక యథావిధిగా జరగనున్నది.

చెరువుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి
- అధికారులతో సమీక్ష


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్వాల్ మండలపరిధిలోని చిన రాయుడు చెరువు, కొత్త చెరువు, మల్కాజిగిరి మండల పరిధిలోని రామకృష్ణాపురం చెరువు, సఫిల్‌గూడ చెరువు, బండచెరువు పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చెరువులు ఆక్రమణకు గురవుతున్నాయని, గుర్రపుడెక్క పెరిగిపోవడమే కాకుండా కొన్ని చెరువుల్లో మురుగునీరు చేరుతుందని ప్రజలు, కాలనీవాసుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిపై ఏం చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని ఒకే ఒక్క చెరువు వద్ద (సఫిల్‌గూడ) ఎస్టీపీ ప్లాంట్ ఉందని అది కూడా తగిన సామర్థ్యంలో లేదన్నారు. మిగిలిన చెరువుల వద్ద కూడా ఎస్టీపీ ప్లాంట్స్ ఏర్పాటుకు గతంలో ఏమైనా ప్రతిపాదనలు సిద్ధం చేశారా..? చేసి వుంటే మంజూరై పనులు నిలిచిపోయాయా అని ప్రశ్నించారు. కొన్ని చెరువుల వద్ద పూర్తయిన పనులకు సంబంధించి పూర్తి వివరాలతో పాటు ముఖ్యంగా క్వాలిటీ కంట్రోల్ విభాగం వారు పనుల నాణ్యతను ధ్రువీకరించి ఉంటే పూర్తి వివరాలు అందించాలని కోరారు. అలాగే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుందని, దోమల బెడద లేకుండా చెరువుల వద్ద తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి సమావేశానికి చెరువుల సంరక్షణ, బ్యూటిఫికేషన్ తదితర అంశాలపై పూర్తి స్థాయిలో నివేదిక అందజేయాలని సూచించారు. సమావేశంలో కార్పొరేటర్లు విజయశాంతి రెడ్డి, మీనారెడ్డి, ఇరిగేషన్ విభాగం ఈఈ నారాయణ , ఏఈ వృధీ్వ, ఆల్వాల్, మల్కాజిగిరి రెవెన్యూ విభాగం డిప్యూటీ తహసీల్దార్లు రోజా, అనంతలక్ష్మి, ఆర్ఐలు శ్రీశైలం, విశ్వనాథ్, సర్వేయర్లు వెంకటేశ్, ప్రశాంత్, హెచ్ఎండీఏ ఏఈ శివారెడ్డి, ఎంటమాలజీ విభాగం ఏఈ వనజ, ఫీల్డ్ అసిస్టెంట్లు వేణు, నజీర్ పాల్గొన్నారు.

కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాల సందర్శన


మాట్లాడుతున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

కుషాయిగూడ: కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అధికారులతో కలిసి బుధవారం సందర్శించారు. తాగునీటి సమస్యకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పైప్‌లైన్ లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అలాగే శాశ్వత పరిష్కారం లభించే వరకు ట్యాంకర్లతో సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బాపిరెడ్డి, వాటర్‌వర్క్స్ ఏఈ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి


జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్‌శేఖర్ ఈస్ట్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు కార్యాలయం పై అంతస్తు నిర్మాణానికి రూ.17 లక్షలు, బాబానగర్‌లోని రెడ్డి శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.30 లక్షలు మంజూరు చేయాలని, అదేవిధంగా భవానీనగర్ కాలనీలోని రోడ్ నెంబర్ 5లో మహిళా భవనం నిర్మించాలని కోరినట్లు తెలిపారు. కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

వనాల పెంపుతోనే మానవ మనుగడ


తిరుమలనగర్‌లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: వనాల పెంపుతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. వనమహోత్సవంలో భాగంగా మీర్‌పేట్–హెచ్‌బీ కాలనీ డివిజన్, తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భవిష్యత్ తరాలు కూడా సుభిక్షంగా జీవించాలంటే మొక్కలు నాటడం తప్పనిసరన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మడి జంపాల్‌రెడ్డి, బ్రహ్మచారి, మల్లేశ్‌గౌడ్, మురళీకృష్ణ, శేఖర్‌గౌడ్, నిస్సార్ పాల్గొన్నారు.

యూజీడీ పనుల ప్రారంభం..

డివిజన్ పరిధిలోని అన్నపూర్ణకాలనీ, ఎన్‌టీఆర్‌నగర్ కాలనీల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి యూజీడీ పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన మౌలిక వసతులు కల్పించి ఉప్పల్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. దశలవారీగా అన్ని కాలనీల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడతామన్నారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.


పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ఉప్పల్: అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. చిలుకానగర్ డివిజన్ పరిధిలోని సాయిరాంనగర్ కాలనీల్లో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందుల్లేకుండా ప్రత్యమ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

మల్లాపూర్: దళిత ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని దళిత జన సమితి వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు బొజ్జ రమేశ్ డిమాండ్ చేశారు. నాచారంలోని డీజేఎస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల వివక్ష వేధింపులు వల్లే ఎస్ఐ ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. ఈ విషయమై 25 రోజుల క్రితమే జిల్లా ఎస్పీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో దళిత జన సమితి ఉప్పల్ ఇన్‌చార్జి, మైనార్టీ సెల్ ఇన్‌చార్జి సయ్యద్ మాజీద్, ఇప్పల కుమార్, కల్యాణ్, పరమేశ్వర్, సంజయ్ తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ఉప్పల్: ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీమాధవి బుధవారం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. రోడ్డు దాటడం, ఫుట్‌పాత్‌లపై నడవడం, జీబ్రా క్రాస్ తదితర విషయాలను విద్యార్థులకు వివరించారు. తల్లిదండ్రులు వాహనాలు నడిపిస్తే రోడ్డు నిబంధనలు పాటించేలా చెప్పాలని విద్యార్థులకు సూచించారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీమాధవి

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మల్లాపూర్: 11కేవీ రాంరెడ్డినగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఈ నెల 11న (నేడు)విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని నాచారం విద్యుత్ ఏఈ నాగరాజు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు దుర్గానగర్, బాబానగర్, నాచారం విలేజ్, ఎర్రకుంట, అంబేడ్కర్‌నగర్, కమలా బాయినగర్, హనుమాన్‌నగర్, సావర్కనగర్, రాంరెడ్డినగర్, జనప్రియ అపార్ట్‌మెంట్స్, శ్రీరాంనగర్‌లో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

హెచ్ఎంటీ నగర్ ఫీడర్ పరిధిలో..

ఉప్పల్: హబ్సిగూడ 11 కేవీ హెచ్ఎంటీ నగర్ ఫీడర్ మరమ్మతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రామిరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు హైకోర్టు కాలనీ, బ్యాంక్ కాలనీ, అంబేడ్కర్ నగర్, హెచ్ఎంటీ నగర్ రోడ్డు నంబర్ 2నుంచి 12 వరకు, బాపూజీనగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఉప్పల్‌లో..

వరంగల్ జాతీయ రహదారి 33 కేవీ విద్యుత్ లైన్ల మార్పు నేపథ్యంలో గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఏషియన్ థియేటర్ పరిసర ప్రాంతాలు, స్వరూప్ రెడ్డి నగర్ విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ నిఖిల్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 11 కేవీ కూరగాయల మార్కెట్ ఫీడర్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు కూరగాయల మార్కెట్, గాంధీ నగర్ తదితర ప్రాంతాల్లో కరంట్ ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి


చర్లపల్లి పారిశ్రామికవాడలో మాట్లాడుతున్న శ్రీనివాసులు

కుషాయిగూడ: కేంద్రం ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని చర్లపల్లి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసులు అన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల డిమాండ్స్ డేను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ 26 చెల్లించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 73 షెడ్యూల్ పరిశ్రమల జీవో అమలు, సుప్రీంకోర్టు తీర్పు మేరకు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానం అమలు, రూ. 9 వేలకు తగ్గకుండా పెన్షన్లు, అవుట్ సోర్సింగ్ కార్మికుల క్రమబద్ధీకరణ, ఫిక్స్ ఫేమెంట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు జె. వెంకటేశ్, నరసింహ, సంతోష్, మోయిన్‌పాషా, శ్రీనివాస్, శివ, సోమాచారి, మన్మధరావు, విజయ్‌కుమార్, నరసింహ, యాదగిరి, అరవిందు, నాగరాజు, రవీందర్, సతీశ్ పాల్గొన్నారు.

నాచారం చౌరస్తాలో..

మల్లాపూర్: నాచారం చౌరస్తాలో సీఐటీయూ నేతలు ప్లకార్డులతో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గణేశ్ మాట్లాడుతూ కార్మికులకు కనీసం వేతనం రూ.26 వేలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నేతలు సత్యనారాయణరెడ్డి, సతీశ్, ఖాదీర్, శ్రీనివాస్, రాజేశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, రాజు. నరేశ్, కురుమూర్తి, నర్సింగ్‌రావు తదితరలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

అల్వాల్: అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.శోభారాణి అన్నారు. దేశవ్యాప్త కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా అల్వాల్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లకు బడ్జెట్ ఇవ్వకుండా జీతాలు పెంచడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 2 లక్షలు ఇవ్వాలని, వారికి రూ.26 వేల వేతనం చెల్లించాలని ఈఎస్ఐ, పీఎఫ్ రిటైర్మెంట్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు శివరాణి, యూనియన్ నాయకులు రేణుక, అంజమ్మ, తిరుమల, మంజు, సీఐటీయూ మేడ్చల్ జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


అల్వాల్ ప్రాజెక్టు కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ఉప్పల్ చౌరస్తాలో ..

ఉప్పల్: సీఐటీయూ ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డులో కార్మికుల డిమాండ్ల ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అనంతరం నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ నేత వెంకన్న , నేతలు తదితరులు పాల్గొన్నారు.


ఉప్పల్ చౌరస్తాలో నినదిస్తున్న కార్మికులు, నేతలు

విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ


విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అల్వాల్: లయన్స్ క్లబ్ ఆఫ్ నేరెడ్‌మెట్ ఆధ్వర్యంలో అల్వాల్‌లోని జడ్పీ బాలుర హైస్కూల్‌లో విద్యార్థులకు యూనిఫాంలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు మంచిగా చదువుకుని తల్లిదండ్రులు, పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఇన్నారెడ్డి, శేఖర్‌రెడ్డి, చంద్రమోహన్, శ్రీనివాస్, సురేశ్, హరినాథరావు, స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుడా ఛైర్మన్‌కు సన్మానం


కుడా ఛైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

రామంతాపూర్: డివిజన్ జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇన్‌చార్జిగా పని చేసిన ఇనగాల వెంకట్రాంరెడ్డిని ఇటీవల ప్రభుత్వం కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా నియమించింది. ఈ సందర్భంగా రామంతాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి తవిడబోయిన గిరిబాబు, రాష్ట్ర విశ్వకర్మ సంఘం అధ్యక్షులు లాలుకోట వెంకటచారి, భిక్షపతి చారి, మహబూబాబాద్ వెంకటేశ్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్, పూస బాలకృష్ణ, డాక్టర్ రమేశ్ వెంకట్రాంరెడ్డిని బుధవారం శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయ కమిటీ ఎన్నిక


నూతన కమిటీ సభ్యులు

బోడుప్పల్: న్యూ సాయి మారుతీనగర్ కాలనీలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి. మల్లేశ్ ఎన్నిక కాగా వారితో బోడుప్పల్ కాలనీల సంక్షేమ సంఘాల సమాఖ్య ఛైర్మన్ రాపోలు రాములు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016 సంవత్సరంలో దాతల విరాళాలతో ఆలయ నిర్మించినట్లు పేర్కొన్నారు. అప్పటి నుంచి ఒకరు అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ కనీసం బ్యాంక్ ఖాతా కూడా తెరవలేదన్నారు. దీంతో పాత కమిటీని రద్దు చేసి కొత్త కమిటీని ఎన్నుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో తోటకూర శ్రీశైలం యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

పరామర్శ


హాజరైన ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్, నాయకులు

అల్వాల్: మల్కాజిగిరి నియోజకవర్గ బీజేపీ కో-కన్వీనర్ మల్లికార్జున్‌గౌడ్ తండ్రి జనార్దన్‌గౌడ్ దశదినకర్మకు బుధవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను, కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు దుండగుల వెంకటేశ్, మాణిక్యరెడ్డి, మాచర్ల శ్రీనివాస్, అజయ్‌రెడ్డి, లక్ష్మణ్, వినయ్‌కుమార్, అనిల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి


మొక్కలు నాటుతున్న విద్యార్థులు

మల్లాపూర్: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని నాచారం డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ ఛైర్మన్ నవనీతరావు అన్నారు. జాతీయ వన మహోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. అనంతరం రాఘవేంద్రనగర్ కాలనీలో ర్యాలీ తీశారు. అలాగే విద్యార్థులు ప్రకృతిపై వేసిన నృత్య, నాటికాలు పర్యావరణ సందేశాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ నవీన్‌కుమార్, కోర్ హెడ్‌ఆపరేషన్స్ కిశోర్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ సుమమీనన్ వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

మౌలాలి: ఆరోగ్యాన్ని రక్షించుకోవాలంటే ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మల్కాజ్‌గిరి ట్రాఫిక్ అదనపు సీఐ మల్లేశ్ అన్నారు. షేక్ అంబ్రేల్ల ఫౌండేషన్, ఐ సేవ్ మై ఎర్త్ క్యాంపెయిన్‌లో భాగంగా బుధవారం నాగేంద్ర హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని షేర్ అంబ్రేల్ల ఫౌండర్ విజయఅర్చనతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి


విద్యార్థినికి బ్యాడ్జి అందజేస్తున్న సీపీ తరుణ్‌జోషి

మల్లాపూర్: విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని రాచకొండ సీపీ తరుణ్ జోషి అన్నారు. నాచారం సుప్రభాత్ మోడల్ హైస్కూల్లో బుధవారం 'ఇన్వెస్టిట్యూర్ సెరిమనీ' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెడ్‌బాయ్, హెడ్ గర్ల్స్‌కి బ్యాడ్జీలను అందజేసి ప్రమాణం స్వీకారం చేయించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అకాడమిక్ డైరెక్టర్ సంపత్‌రెడ్డి, అడ్మిన్ డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాను విశాల్, అడ్మిన్ ఆఫీసర్ సీహెచ్ ఆశాలత పాల్గొన్నారు.